



# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఆగస్ట్ 16, 2026 | సంపుటి : 2 | సంచిక : 305 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## భాజపా--బీఆర్ఎస్ ఒకే నాణేనికి బొమ్మా బొరుసు

### సన్నబియ్యంపై ప్రతిపక్షాలకు సీఎం ప్రశ్న

- రైతు రాజైంది కాంగ్రెస్ హయాంలోనే
- 36 వేల కోట్ల రైతుబంధు
- 90 వేల కోట్ల ధాన్యం కొనుగోళ్లు
- మహిళలకు చిలకపచ్చ చీరలు
- ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతుంది
- నిరుద్యోగులు ప్రలోభాలకు లొంగొద్దు



**సంగారెడ్డి:**
భాజపా, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేశాయా? అని ప్రశ్నించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

"రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు.. ఇది ప్రజల ఆత్మగౌరవం. ఎక్కడికి వెళ్లినా ఆకలి తీర్చే కార్డు. రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ. ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని పేదలకు మేం సంక్షేమాన్ని అందిస్తున్నాం.

మా పథకాలపై చాలా మంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు. భాజపా, బీఆర్ఎస్ పార్టీలను నేను ప్రశ్నిస్తున్నా.. ఏనాడైనా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన మీకు వచ్చిందా? మీరిచ్చిన దొడ్డు బియ్యం ఏనాడైనా పేదలు వండుకొని తిన్నారా? మేం ఇచ్చిన సన్న బియ్యం బర్రెలకు, కోళ్లకు దాణాగా వాడారా? రేషన్‌లో సన్నబియ్యం ఇవ్వడంతోనే మార్కెట్‌లో బియ్యం రేట్లు తగ్గాయి. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది అన్నారు.. ఏనాడైనా పోయిందా?" అని సీఎం ప్రశ్నించారు.

**కాంగ్రెస్ హయాంలోనే రైతు రాజయ్యాడు..**

"వరి వేస్తే... ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు కేసీఆర్ అన్నారు. ఆయన మాత్రం తన వందలాది ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రూ.500 బోనస్ ఇచ్చి మరీ వడ్లు మేం కొంటున్నాం. నేను రైతుబంధును బంద్ చేయలేదు. 37 నెలల్లో 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు నిధులు వేశాం. రెండుసార్లు సీఎం అయిన కేసీఆర్ రైతు రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతు రుణమాఫీ చేశాం. అప్పులు లేని రైతులు తెలంగాణలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వమే చెప్పింది. 32 నెలల్లో వడ్లు కొని రూ.90 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రైతులకు ఉచిత కరెంటు కోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు చెల్లిస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు లక్షా 75వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ హయాంలో రైతు రాజు అయ్యాడు.

మిగతాది 2 లో

## స్వాతంత్ర్య దినోత్సవం వేళ..

### ప్రత్యేక ఆకర్షణగా ప్రధాని మోదీ



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ "బాంధనీ" తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన "పాకెట్ స్క్వేర్"ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు.

**ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ**

ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

## జగ్గారెడ్డి తెలంగాణలోనే నంబర్ వన్ లీడర్.. వెయ్యికోట్లిచ్చినా ఇలాంటి లీడర్ దొరకడు :సీఎం రేవంత్



సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగ్గారెడ్డేనని సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డితో తనకున్న ముప్పై ఏళ్ల అనుబంధాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ప్రజల కోసం పరితపించే నాయకుల్లో జగ్గారెడ్డి నంబర్ వన్ అని కొనియాడారు. ఆయన గెలిచి ఉంటే మంచి పదవిలో ఉండేవారని, ఒకవేళ ఓడిపోయినా ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి అని ప్రశంసించారు.

## లోక్‌భవన్‌లో గవర్నర్ తేనీటి విందు

- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్



**హైదరాబాద్:**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు గవర్నర్ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు, ఇతర ఆహ్వానితులు పాల్గొన్నారు.

## సీఎం వ్యాఖ్యలు సిగ్గుచేటు...

### అఘోర పూజల ఆరోపణలను ఖండించిన హరీష్ రావు

- సీఎం వ్యాఖ్యలు సిగ్గుచేటు: హరీశ్‌రావు
- అఘోర పూజల ఆరోపణలు అవాస్తవం
- సింగూర్‌పై సీఎం సొల్లు మాటలు: హరీశ్
- నిరుద్యోగులతో మాట్లాడే దమ్ముందా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడ?: హరీశ్
- రుణమాఫీపై సీఎం మాటలు తప్పు
- మహాలక్ష్మి -2,500 ఏమయ్యాయి?
- అసెంబ్లీ పెట్టి ప్రజా సమస్యలపై చర్చిద్దాం



సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంగారెడ్డిలో జరిగిన సభలో రేవంత్ రెడ్డి తనపై, బీఆర్ఎస్ పార్టీపై చేసిన అఘోర పూజల ఆరోపణలను ఆయన పూర్తిగా ఖండించారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజు దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా మాట్లాడని విధంగా రేవంత్ రోత మాటలు, చిల్లర మాటలు మాట్లాడారని హరీష్ రావు దుయ్యబట్టారు. సింగూర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతారని ఆశించి వస్తే, సీఎం కేవలం సొల్లు మాటలు మాట్లాడారని ఎద్దేవా చేశారు. సింగూర్‌ను ఖాళీ చేయించి సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు.

మిగతాది 2 లో



## బీసీలంతా ఏకం కావాలి : హనుమంతరావు

- జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు
- బీసీ కులగణన తప్పనిసరి
- పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి
- కులగణనతోనే బీసీల అభివృద్ధి
- బీసీలను ఓట్ల యంత్రాలుగా వాడుతున్నారు: వీహెచ్
- రాహుల్ బీసీల కోసం పోరాడుతున్నారు
- వేడుకల్లో వీహెచ్ హుషారు డాన్స్

2 లో

**కామారెడ్డి :**
జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వి. హనుమంతరావు అన్నారు.

## అన్నం పెట్టే రాష్ట్రాన్ని నాశనం చేశారు..

- రాష్ట్రంలో కొత్త పథకాల జాడే లేదు
- కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ నిలిపివేశారు
- రైతుభీమాకు కాంగ్రెస్ స్వస్తి: కేటీఆర్
- తెలంగాణను ప్రభుత్వం నాశనం చేసింది
- రాష్ట్రం మళ్లీ గాడిలో పడాలంటే కేసీఆర్ రావాలి



**హైదరాబాద్:**
రాష్ట్రంలో అసలు కొత్త పథకాల జాడే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వ తీసుకవచ్చిన కల్యాణలక్ష??మీ, కేసీఆర్ కిట్, రైతుభీమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్వస్తి పలికిందని ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన ఈ రోజు (శనివారం) మీడియా సమావేశం నిర్వహించారు. దేశానికే అన్నం పెట్టిన తెలంగాణను ఈ ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. తెలంగాణ మళ్లీ పట్టాలెక్కాలంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి కేసీఆర్ రావాల్సిన అవసరం ఉందన్నారు.

## 20 మంది మహిళలను మోసం చేసి.. లగ్జరీ లైఫ్

మిగతాది 2లో

## విద్యా వ్యవస్థలో గందరగోళం

- విద్యా వ్యవస్థలో గందరగోళం: రామ్‌దేవ్
- ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కరవు
- పుస్తకాలున్నా.. ఉపాధ్యాయులు లేరు
- ప్రశ్నపత్రాల లీకేజీపై ఆందోళన
- జెన్‌జీ యువతను ఒకే కోణంలో చూడొద్దు
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- రాహుల్‌కు రామ్‌దేవ్ పరోక్ష కౌంటర్
- ప్రధాని పదవికి ఓపిక అవసరం: రామ్‌దేవ్

**హరిద్వార్:**
దేశంలోని విద్యా వ్యవస్థపై యోగా గురువు బాబా రామ్‌దేవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కూడా ఉండడం లేదని ఆవేదన చెందారు. విద్యుత్, నీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు లేక.. విద్యార్థులు ఉపాధ్యాయులు, ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.



మిగతాది 2లో

# విద్యా వ్యవస్థలో గందరగోళం

మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఇలాగే కొనసాగితే తాను నిరసన చేపడతానని హెచ్చరించారు.

హరిద్వార్‌లో శనివారం ఆయన స్వాతంత్య్ర దినోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా గందరగోళ పరిస్థితి నెలకొంది" అని పేర్కొన్నారు. "పుస్తకాలు ఉన్నాయి, కానీ ఉపాధ్యాయులు లేరు; ఉపాధ్యాయులు ఉన్నారు, కానీ పుస్తకాలు లేవు. పుస్తకాలు ఉన్నా ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. సరైన మౌలిక వసతులు, బోధనా వనరులు లేకపోవడంతో విద్యార్థులు చిన్న పాఠశాలలను వదిలి వెళ్లిపోతున్నారని తెలిపారు.

◆ **ప్రశ్నపత్రాల లీకేజీపైనా విమర్శలు**

పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ అంశాన్ని కూడా రామ్‌దేవ్ ప్రస్తావించారు. ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం విద్యార్థులు క్రమంగా పోటీ పరీక్షలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. 10, 12 తరగతుల బోర్డు పరీక్షల ప్రస్తుత ప్రాధాన్యతపైనా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల ఉన్నత విద్య ప్రవేశాలు ఎక్కువగా పోటీ ప్రవేశ పరీక్షల ఆధారంగా నిర్ణయించబడుతున్న పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

◆ **జెన్‌జీ బాగానే ఉన్నారు కానీ..**

దేశంలోని అనేక మంది యువత మంచి మార్గంలో రాణిస్తున్నప్పటికీ.. కొందరు హింస, ధూమపానం, మద్యపానం, అస్థిర సంబంధాల వంటి ధోరణుల్లో చిక్కుకుంటున్నారని రామ్‌దేవ్ అన్నారు. జెన్‌జీ యువత అందరినీ ఒకే కోణంలో చూడకూడదని సూచించారు. "చాలా మంది జెన్‌జీ యువత బాగా రాణిస్తున్నారు. అయితే కొందరు హింసకు పాల్పడుతున్నారు, పలువురు బాయ్‌ఫ్రెండ్లు లేదా గర్ల్‌ఫ్రెండ్లను కలిగి ఉంటున్నారు. మరికొందరు బీడీలు, సిగరెట్లు కాల్చడం, మద్యం సేవించడం చేస్తున్నారు" అని రామ్‌దేవ్ అన్నారు.

◆ **రాహుల్ గాంధీకి కౌంటర్**

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బాబా రామ్‌దేవ్ పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి పదవి చేపట్టడానికి సంయమనంతో వేచిచూడాలని హితవు పలికారు. కులం, వర్గం, సమాజం పేరుతో ప్రజల మధ్య విభజనలు సృష్టించరాదని పేర్కొన్నారు. "దేశం మిమ్మల్ని ప్రధానమంత్రిని చేయాలనుకుంటే, కొంత ఓపిక పట్టండి" అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విభేదాలు సహజమేనని, అయితే అవి వ్యక్తిగత శత్రుత్వంగా మారకూడదని ఆయన ఆకాంక్షించారు.

# బీసీలంతా ఏకం కావాలి: హనుమంతరావు

మొదటిపేజీ తరువాయి

కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీల కోసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ రాజీలేని పోరాటం చేస్తున్నారని చెప్పారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం బీసీలను ఓట్ల యంత్రాలుగా వాడుకుంటోందని, వారి అభివృద్ధి కోసం ఏమీ చేయడం లేదని విమర్శించారు.

**బీసీల పేరు ఎందుకు లేదు?**

జనగణనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయంగా జరుగుతోందని హనుమంతరావు ఆరోపించారు. కుల గణనలో బీసీల పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. జనాభా ప్రకారం బీసీలకు న్యాయం చేయాలని, పార్లమెంట్‌లో బీసీలకు ప్రత్యేక బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. "జనగణనతో పాటు కుల గణన జరపాలి. స్వతంత్ర పోరాటం లెక్క బీసీ కులగణన కోసం పోరాటం చేయాలి. కులగణనతోనే బీసీల అభివృద్ధి సాధ్యం. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంఖ్య ఎక్కువగా ఉంది. అన్ని కులాల వారు ఒక్కటి కావలె.. అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుంద"ని హనుమంతరావు వ్యాఖ్యానించారు.

అంబేద్కర్ అడుగు జాడల్లో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతోందని చెప్పుకొచ్చారు వీహెచ్. బీసీలకు అన్యాయం జరుగుతోందని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని, పార్లమెంట్‌లోనూ బీసీల కోసం కొట్లాడుతున్నారని అన్నారు. కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ జోడో యాత్ర చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడడం లేదని ధ్వజమెత్తారు. కింది స్థాయి కులాల గురించి ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.

**హుషారుగా వీహెచ్ డాన్స్**

కామారెడ్డిలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్స వేడుకల్లో డాన్స్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు హనుమంతరావు. గిరిజన వేషాధారణలో ఉన్న విద్యార్థినులతో కలిసి ఆయన హుషారుగా స్టెప్పులేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కూడా ఆయనతో పాటు డాన్స్ చేశారు. వీహెచ్ డాన్స్ వీడియో.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# భాజపా--బీఆర్ఎస్ ఒకే నాణేనికి బొమ్మా బొరుసు

మొదటిపేజీ తరువాయి

**మహిళలకు ఈసారి చిలకపచ్చ చీరలు**

"మీ తమ్ముడు రేవంత్ రెడ్డిని ఆశీర్వదించడానికి మేం ఇచ్చిన పాలపిట్ట చీర కట్టుకొని మహిళలు వచ్చారు. ఈసారి మహిళలకు సారె కింద చిలకపచ్చ చీరలు పంపిణీ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాం. ఉచిత బస్సు పథకానికి రూ.11 వేల కోట్లు ఆర్టీసీకి ఇచ్చాం. మా అక్కలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుంటే ఆ ఛార్జీలు నేను కడుతున్నా"

**ఎవరి ప్రలోభాలకు గురికావొద్దు.. నిరుద్యోగులకు సీఎం సూచన**

"గుడి, బడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు మాత్రం ఉండదు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే మహిళల రాజ్యం. మహిళలకు ఐదేళ్లు మంత్రి పదవి ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు వారి గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబం, బంధువులకు ఉద్యోగాలు ఇచ్చారు.. కానీ, మన పిల్లలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్లు వస్తాయి. నిరుద్యోగులు చదువుకోవాలి. ఎవరి ప్రలోభాలకూ గురికావొద్దు. మీకు ఉద్యోగాలిచ్చే బాధ్యత మాది.. ఆదుకొనే బాధ్యత మాది. దుర్మార్గులు మీ వద్దకు వస్తారు.. మాయమాటలు చెప్తారు.. నమ్మకండి. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నాం. సంక్షోభంలో ఉన్నా సంక్షేమం వైపు కొనసాగిస్తున్నాం. 12 ఏళ్ల భాజపా పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల మా పాలన పోల్చి చూడండి" అని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సీఎం వ్యాఖ్యలు సిగ్గుచేటు...

## అఘోర పూజల ఆరోపణలను ఖండించిన హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి

దమ్ముంటే రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా అశోక్ నగర్‌కు వచ్చి నిరుద్యోగులతో మాట్లాడాలని సవాల్ విసిరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందని, కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ రూ. 45 వేల కోట్ల రుణమాఫీ చేస్తే.. రూ. 16 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి రేవంత్ గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. దమ్ముంటే ఏ గ్రామానికైనా వద్దామని, అక్కడ రుణమాఫీ కాకపోతే తాను ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.

మహిళలకు ఇస్తామన్న మహాలక్ష్మి రూ. 2500 ఏమయ్యాయని ప్రశ్నించిన హరీష్ రావు.. రేవంత్ ఒక ఘరానా దొంగ అని అభివర్ణించారు. అవినీతి గురించి ప్రశ్నిస్తే పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని, దమ్ముంటే అసెంబ్లీ పెట్టి ప్రజా సమస్యలపై చర్చిద్దామని డిమాండ్ చేశారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## జగ్గారెడ్డి తెలంగాణలోనే నంబర్ వన్ లీడర్.. వెయ్యికోట్లిచ్చినా ఇలాంటి లీడర్ దొరకడు :సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

వెయ్యి కోట్లు, వజ్రాలు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడని అభివర్ణించారు. రాహుల్ గాంధీ రాముడైతే... జగ్గారెడ్డి హనుమంతుడని, రాహుల్ గాంధీ గీసిన గీతను జగ్గారెడ్డి ఎప్పుడూ దాటడని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది రాహుల్ గాంధీనే నిర్ణయిస్తారని తెలిపారు.జగ్గారెడ్డి నేను ఎన్నికల్లో నిలబడను అంటే కాదు... ఇంకోసారి జగ్గారెడ్డి అలా అంటే వారం రోజులు ఇంట్లో పెట్టి తాళం వేయండి అంటూ నవ్వులు పూయించారు.జగ్గారెడ్డిని కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని, ఆయన ఎల్లప్పుడూ ప్రజా జీవితంలో ఉండాలని సీఎం కోరారు. ఒక సోదరుడిగా తాను ఎప్పుడూ జగ్గారెడ్డికి అండగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి: ఎమ్మెల్యే

విద్యార్థులు చదువుల్లో రాణించి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం వంటి పథకాల ద్వారా విద్యను అందరికీ చేరువ చేస్తున్నామన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎం. నాగయ్య, పాఠశాల హెచ్‌ఎం కె .రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెనాల్ట్ కార్ల డీలర్ మోసం.. ఎస్‌బీఐకి రూ.3.23 కోట్ల నష్టం




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సిటీ సెంటర్ బ్రాంచ్‌కు ర.3.23 కోట్ల నష్టం కలిగించిన ఘటనలో 'క్వాలిటీ ప్లాజా ఆటో కార్స్' ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు ప్రవెటర్లు నడిపల్లి సాయి తరుణ్, నడిపల్లి భాస్కర్‌రావులపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు.బ్రాంచ్ మేనేజర్ కె.సంజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఈ దర్యాప్తు ప్రారంభమైంది. రెనాల్ట్ కార్ల డీలర్ అయిన ఈ సంస్థ 2017లో ఎస్‌బీఐ నుంచి వివిధ రుణాలు పొందింది.

అయితే రుణాలు సక్రమంగా చెల్లించకపోవడంతో 2020 ఫిబ్రవరిలో ఈ ఖాతాలు ఎన్‌పీఏగా మారాయి. బ్యాంకు అనుమతి లేకుండానే హైపోథికేషన్ చేసిన ర.4.93 కోట్ల విలువైన ఆస్తులను విక్రయించడమే కాకుండా, ఆ మొత్తాన్ని రుణ ఖాతాలో జమ చేయలేదని ఆరోపణలు వచ్చాయి. నిజావబాద్‌లోని షోరమ్‌ను తనిఖీ చేయగా యూనిట్ మూతపడినట్లు గుర్తించి, మొత్తం ర.3.23 కోట్ల మేర బ్యాంకుకు నష్టం వాటిల్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చికిత్స పొందుతూ టీజీ20 లీగ్ యువ క్రికెటర్ మృతి




మట్టెవాడ:

వరంగల్ జిల్లా కరీమాబాద్‌కు చెందిన యువ క్రికెటర్ విశ్వనాథ్ వైష్ణవ్ (21) మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. కరీమాబాద్‌కు చెందిన ఓం ప్రకాశ్, సునీత దంపతులు కిరాణ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వారికి కుమారుడు విశ్వనాథ్ వైష్ణవ్, కూతురు చైతన్య సంతానం. పిల్లలను క్రికెటర్లుగా చూడాలని తండ్రికి బలమైన కోరిక ఉండేది. పాఠశాల స్థాయి నుంచి వైష్ణవ్, చైతన్య క్రికెట్‌లో రాణించారు. ఆల్‌రౌండర్ అయిన వైష్ణవ్ ఇటీవల జరిగిన టీజీ20 లీగ్‌లో వరంగల్ వారియర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నారు. గత నెల 26న రాత్రి ఉప్పల్ స్టేడియానికి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రతినిధులు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించారు. వైష్ణవ్ మృతి చెందడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందని వరంగల్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. విశ్వనాథ్ అంత్యక్రియలు శనివారం రాత్రి జరగ్గా.. స్థానికులు, క్రికెటర్లు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

# భారత్ సహనాన్ని బలహీనతగా భావించవద్దు ఆపరేషఫన్ సిందూర్ ఇంటర్వ్యూలో అజితో దోభాల్

భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ డోభాల్ ఈ డాక్యుసిరీస్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు.

ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ డోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టా÷-గ్గ÷ట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు. 'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాము. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్కైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు. డోభాల్‌తో పాటు ఈ ఆపరేషన్ వెనకున్న పలువురు అధికారులు తమ అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో వెల్లడించారు. శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీలో, డిస్కవరీ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత్ గతేడాది మే7న ఆపరేషన్ సిందూర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పలు ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆ తరువాత 88 గంటల పాటు ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. మే 10న పాక్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది

# ఖర్గేకు అవమానంపై కాంగ్రెస్ నిరసనలు

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను భాజపా నాయకులు అవమానించారని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో పలు వీధుల మీదుగా పాదయాత్ర చేపట్టారు. అంబేద్కర్ కూడలి ఎదుట నోటికి నల్లగుడ్డలు పెట్టుకుని సత్యాగ్రహ దీక్ష చేశారు. భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. మల్లిఖార్జున ఖర్గే రాంలీల మైదానంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన తరువాత భాజాపా నాయకులు ఆ వేదికను శుద్ధి చేయడం అంటరానితనం, అవమానకరం అని ఖండించారు. దీక్షలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి

## - జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వాతంత్య దినోత్సవ వేడుకలతో యవాత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభ్‌లో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు.

# 20 మంది మహిళలను మోసం చేసి.. లగ్జరీ లైఫ్

మొదటిపేజీ తరువాయి

లగ్జరీ కార్లలో తిరగడం..ఖరీదైన దుస్తులు వేసుకోవడం..ఆ ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టుచేయడం.. స్నాప్ ఛాట్‌లో మహిళలతో పరిచయాలు పెంచుకోవడం.. స్నేహం చేయడం.. ఆ తరువాత వారిని మోసం చేసి బంగారు ఆభరణాలు చోరీ చేయడం.. ఇదీ వారి వ్యవహారం. ఇలా ఇద్దరు వ్యక్తులు కలిసి 20 మంది మహిళలను మోసం చేసి 40 తులాల ఆభరణాలను మాయం చేశారు. బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు వరికి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.

పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏసీపీ శంకర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన సాగర్ చౌదరి అలియస్ సాయిసునీల్(25), శివాంగుల భరత్‌కుమార్(28) ఖర్గదైన కార్లను అద్దెలకు తీసుకుని స్నాప్ చాట్ వేదికగా పరిచయం పెంచుకుని మహిళలతో సన్నిహితంగా మెలుగుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు మహిళలను నమ్మిం వారి నుంచి 40 తులాల వరకు బంగారు ఆభరణాలను చోరీలకు పాల్పడ్డారు. భరత్‌కుమార్ తనకున్న పరిచయాల ద్వారా ఆభరణాలను నగల దుకాణదారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

వీరి ఆగడాలపై పలువురు మహిళలు ఫిర్యాదులు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి అదుపులోకి తీసుకున్నారు. ఆర్‌సీ పురం, ఎల్‌బీనగర్, పేట్ బషీరాబాద్ పరిధిలో పలు మోసాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ప్రధాన నిందితుడు సాగర్ చౌదరి గతంలో అత్యాచారం కేసులో అరెస్టు కూడా అయ్యాడు. ఇప్పటి వరకు వీరి బారిన పడి మోసపోయిన 20 మంది బాధితులను పోలీసులు గుర్తించారు. మరికొంత మంది బాధితులు ఉండే అవకాశముందని, వీరిని రిమాండ్‌కు తరలించి ఆ దిశగా దర్యాప్తు చేపట్టినట్లు ఏసీపీ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు.

# నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు

నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ౹ ÷ూబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ూఅఃం) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు.'ఇదంతా పూర్తిగా అనవసరమైన పక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷-లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 16, 2026

## విద్యార్థులకు నగదు, స్కాలర్‌షిప్‌లు అందజేత



**గాజంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా, కోరుట్ల బాయ్స్ హై స్కూల్ లో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భూదేవి చారిటబుల్ ట్రస్ట్ వారు నగదు బహుమతులు అందించారు. షయానుద్దీన్ కు ప్రథమ బహుమతిగా 1700 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 1499 రూపాయలు అందజేశారు. లక్ష్మీ వాసు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులందరికీ సుమారు 6000 రూపాయల మెరిట్ స్కాలర్షిప్ లు అందజేశారు. పాఠశాల హెచ్ఎం జ్యోత్స్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, ట్రస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పైడిమడుగులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గాజంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**



జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, పైడిమడుగు గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామ సర్పంచ్ బదుగు భూమేశ్వర్, ఉప సర్పంచ్ గాంధారి సుజాత, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువత, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని కొనియాడారు.

## కోరుట్ల లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గాజంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో భారత దేశ 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ఇంటి వద్ద జెండా కార్యక్రమంతో పాటు జెండా ఆవిష్కరించారు. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి లభించిందని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛ లభించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ▪ వెంకటేశ్వర దేవాలయం దగ్గర

కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం అనంతరం 1947 ఆగస్టు 15న భారతదేశానికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి లభించిందని, ఇది దాదాపు 200 సంవత్సరాల పాలన నుండి విముక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, జిల్లా, పట్టణ నాయకులు, బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం లారీ ఢీకొని బాలిక మృతి




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సమీపంలో విషాదకర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ -- వరంగల్ జాతీయ రహదారిపై వెళ్తున్న ఒక మోటార్ బైకును వేగంగా వచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.
ప్రమాదంలో శ్రావణి (17) అనే బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.శ్రావణి తల్లిదండ్రులు ఉమ మరియు సురేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని ఘటనా స్థలంలోనే వదిలేసి పరారయ్యాడు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## గుండ్లపోచంపల్లి శ్రీనికా విల్లాస్ లో జెండా వందనం









**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
80 సంవత్సరాల భారత దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని శ్రీనిక గ్రూప్ సంస్థల ఉద్యోగులు,కార్మికులు జాతీయ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గుండ్ల పోచంపల్లి లోని శ్రీనిక ఇన్ఫ్రా విల్లాస్ లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఆనందంగా జరుపుకున్నారు.

### అపార్ట్ మెంట్స్,విల్లాల నిర్మాణం తో పాటు

రెసిడెన్షియల్ ప్లాట్స్ తో పాటు హాలిడే ప్లాట్స్ లే అవుట్స్ లాంటి రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న శ్రీనిక గ్రూప్ మేనేజింగ్ పార్ట్ నర్ శ్రీ శివప్రసాద్ గారిచే విల్లా వెంచర్ లో జాతీయ జెండా ఎగురవేయించారు.
విల్లాస్ వెంచర్ సూపర్ వైజర్ గుమ్మడి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి లోని కాసా త్రయంబక్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్స్ సీనియర్ ఇంజనీర్ హరి కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది మన్నె ప్రభాకర్, లిట్టు, దిలీప్,ప్రణయ్, మహేశ్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.
భవన నిర్మాణ కార్మికుల మేస్త్రీ అజీజ్,మేస్త్రీ రవి తో పాటు ఒరిస్సా పశ్చిమ బెంగాల్ తెలంగాణకు చెందిన కార్మికులు జాతీయ గీతం బిగ్గరగా ఆనందంగా పాడుతూ జాతీయ స్ఫూర్తిని ప్రదర్శించారు.
సామాన్యులు కూడా ఇలా జాతీయ జెండా ఆవిష్కరణను ఒక పండగలా జరుపుకోవడం,దేశం పట్ల అభిమానం చాటుకోవడం,తమ స్వంత ఖర్చులతో మిఠాయిలు పంచుకుని భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు ఇవ్వడం చూస్తుంటే ఆనందంగా ఉందని శివప్రసాద్ అన్నారు.

## అంబేద్కర్ అందరివాడు .. ఏ ఒక్కరి సొత్తు కాదు

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న ప్రజలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మెదక్ జిల్లా నరసాపూర్ లోని ఒకటవ వార్డు హనుమంతపూర్ కాలనీలో స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 2026 రోజున జరిగిన సంఘటన ఇది.
మెదక్ జిల్లా నర్సాపూర్ లో శనివారం నాడు నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది.
ఒకటో వార్డు హనుమంతపూర్ కాలనీకి ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్‌ను జాతీయ జెండా ఎగురవేయకుండా మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్డుకున్నాడు.

### ▪ మాజీ చైర్మన్ తీవ్ర వాగ్వివాదం

హనుమంతపూర్ వార్డులో జాతీయ జెండా గద్దెను తానే నిర్మించానని, పక్కనే ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తానే ప్రతిష్ఠించానని, అందువల్ల ఇక్కడ జెండా ఎగురవేసే హక్కు తనకే ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ వాదించారు.
తన చైర్మన్ పదవీకాలం ముగియడంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం నాకు అప్పుడు లభించలేదని. ఇప్పుడు తానే ఆ విగ్రహాన్ని ఆవిష్కరిస్తానని మాజీ మునిసిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తీవ్ర వాగ్వివాదానికి దిగారు.
ప్రస్తుత కౌన్సిలర్ మీమికే నర్సమ్మ మరియు ఆమె



కుమారులు విగ్రహాన్ని కౌన్సిలర్ తోనే ఆవిష్కరింప చేస్తామని పట్టుబట్టారు.
నరసమ్మ ప్రస్తుతము కౌన్సిలర్ అయినప్పటికీ న్యాయంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించే హక్కు తనకే ఉందని మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ కౌన్సిలర్ మరియు ఆమె కుమారులతో తీవ్ర వాదనలు చేశారు.
ప్రస్తుత కౌన్సిలర్ దళిత వర్గానికి చెందిన మహిళ కాబట్టి విగ్రహావిష్కరణ చేయకుండా మాజీ చైర్మన్ అడ్డుకుంటున్నాడని ఆమె కుమారులు ఆరోపణలు చేశారు. కానీ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తన సొంత డబ్బుతో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాట నిజమేనని కూడా ప్రజలు మాట్లాడుతున్నారు.
ఇది కులానికి సంబంధించిన విషయం కాదని, అంబేద్కర్ ఏ ఒక్క కులం వాడు కాదని, అందరివాడని అక్కడ గుమ్మిగూడిన ప్రజలు ఈ ఇద్దరికీ నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.
మాజీ మున్సిపల్ చైర్మన్ గారి వాదన సబబు అయినప్పటికీ ప్రస్తుత కౌన్సిలర్ కు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని మీమాంసలో ప్రజలు ఉండిపోయారు.
పెద్దరికాల కోసం ఈ విగ్రహావిష్కరణ పోటీ జరుగుతున్నదని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు.

### ▪ రంగంలోకి దిగిన కాలనీ పెద్దలు

ఇరువర్గాల మధ్య వాగ్వివాదం తీవ్రరూపం దాల్చడంతో చివరకు కాలనీ పెద్దలు జోక్యం చేసుకున్నారు.
పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు కౌన్సిలర్ మీమికే నర్సమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఇద్దరినీ పక్కకు పెట్టి, కాలనీ పెద్దలే స్వయంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.
భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు ప్రసాదించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పైన హక్కులు మావేనని ఇరువర్గాలు వాదించుకోవడం ఒకింత బాధను కలిగించింది.
అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని. అతడు భారతీయులందరి ఉమ్మడి ఆస్తి అని స్థానికులు ఒక నిర్ణయం తీసుకొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడంతో ఒక కొత్త సందేశం ప్రజలలోకి వెళ్ళింది.

## స్వాతంత్ర్యం హక్కే కాదు.. బాధ్యత కూడా

## -- బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ సందేశం

- ▪ 80వ స్వాతంత్ర్య దినోత్సవం, ఇన్వెస్టిచర్ వేడుకలు ఘనంగా నిర్వహణ
- ▪ 10వ, 12వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచన
- ▪ బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (బి ఓ ఐ ఎం ఎస్), వరంగల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడి



బాధ్యత కూడా అని పేర్కొన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను



స్మరించుకుంటూ, వారి ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశ నిర్మాణంలో విద్య, క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడి పనిచేసే తత్వం కీలకమని వివరించారు.
ఇన్వెస్టిచర్ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థి నాయకులను అభినందిస్తూ, నాయకత్వం అనేది పదవి కాదని, ఆచరణతో ఆదర్శంగా నిలవడమే నిజమైన నాయకత్వమని అన్నారు. ప్రతి నాయకుడు వినయంతో వ్యవహరిస్తూ, క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావంతో సహ విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. బిర్లా ఓపెన్ మైండ్స్ కేవలం మంచి మార్కులు సాధించే విద్యార్థులను మాత్రమే కాకుండా విలువలు, వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు కలిగిన భావి పౌరులను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. "క్రమశిక్షణ -- అంకితభావం -- పట్టుదల" అనే మూడు విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. ప్రత్యేకంగా 10వ, 12వ తరగతి విద్యార్థులకు సందేశమిస్తూ, పరీక్షల్లో ఉత్తీర్ణతే లక్ష్యం కాకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. సీబీఎస్ఈ బోర్డు పరీక్షలతో పాటు జే ఈ ఈ మెయిన్, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి పాఠశాల, తల్లిదండ్రులు, వరంగల్‌కు గర్వకారణంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే నిజమైన శక్తి ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. వారి అంకితభావం, సహనం, నిరంతర కృషి వల్లే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అభినందించారు.
చివరగా, భారత భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొంటూ, నిజాయితీ, క్రమశిక్షణ, అత్యుత్తమతను జీవిత లక్ష్యాలుగా స్వీకరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. "వైఫల్యం ఓటమి కాదు... విజయానికి దారితీసే ఒక మెట్టు" అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి తన సామర్థ్యంపై విశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## బేగంబజార్‌లో ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భగత్‌సింగ్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో బేగంబజార్ ఛత్రి నుంచి గౌలిగూడ వరకు భారీ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది యువత జాతీయ జెండాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సినీనటుడు సోనూసూద్ ముఖ్య అతిథిగా హాజరై యువత దేశభక్తితో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, అవసరమైన వారికి తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. దేశభక్తి స్ఫూర్తితో భారీ ర్యాలీ నిర్వహించిన




లడ్డు యాదవ్‌ను ఆయన అభినందించారు.అనంతరం దివ్యాంగులకు వీల్‌చైర్లు, అనాథ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు పంపిణీ చేయడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న ఓ చిన్నారికి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం సోనూసూద్, లడ్డు యాదవ్ జీపులో ప్రయాణిస్తూ యువతకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. మార్గమధ్యంలో అభిమానులు ఘన స్వాగతం పలకగా, సోనూసూద్‌తో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పెద్ద ఎత్తున యువత తరలివచ్చింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 16, 2026

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**కరపత్రం ప్రతినిధి బ్యూరో, ఆగస్టు 15**

హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసు బలగాల గౌరవ వందనం, పరేడ్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తిలకించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పథకాల వివరాలను వారు పరిశీలించారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీవీ టవర్ కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- దేశ స్వాతంత్ర్య స్ఫూర్తితో సేవాభావమే లక్ష్యం
- టీవీ టవర్ కాలనీని నగరంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం : డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి

**కరపత్రం ప్రతినిధి**
**హనుమకొండ, ఆగస్టు 15**

దేశానికి స్వాతంత్ర్యం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండలోని టీవీ టవర్ కాలనీలో శనివారం దేశభక్తి వాతావరణంలో ఘనంగా జరిగాయి. టీవీ టవర్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి ముందుగా కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యం అనేది కోట్లాది మంది మహనీయుల త్యాగఫలితమని, వారి త్యాగస్ఫూర్తిని ప్రతి భారతీయుడు స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మాత్రమే కాకుండా, సమాజాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. అదే విధంగా, టీవీ టవర్ కాలనీని అన్ని



రంగాల్లో అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శ కాలనీగా నిలబెట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని సమ్మిరెడ్డి తెలిపారు. కాలనీలో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పచ్చదనం, భద్రత, ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, కాలనీ ప్రజల సహకారంతో టీవీ టవర్ కాలనీని హనుమకొండ నగరంలోనే ది బెస్ట్ కాలనీగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ కార్యదర్శి ఎండవెల్లి కిషన్ రెడ్డి,



కోశాధికారి పూజారి మనోజ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, రమేష్, బుచ్చిరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎర్ర రాజిరెడ్డి, రవీందర్, సారంగపాణి, శ్రీనివాస రెడ్డి, మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి చారితో పాటు కాలనీ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ సిబ్బంది, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, ఆగస్టు 15**





జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హాజరయ్యారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు జిల్లా ప్రగతిపై ప్రసంగించారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షలోం, డీసీపీ రాజమహేంద్ర నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటన్ రాజు భారతీయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి: టిఆర్ఎస్ చీఫ్ కవిత

- టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి**
**హైదరాబాద్, ఆగస్టు 15**

బ్రిటిష్ పాలనలో భారతీయులపై జరిగిన దారుణాలకు బ్రిటన్ రాజు బహిరంగ క్షమాపణ చెప్పాలని, కోహినూర్ వజ్రంతో పాటు భారత్ నుంచి కొల్లగొట్టిన సంపదను తిరిగి అప్పగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కవిత ప్రసంగించారు. భారతదేశం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితమని కవిత పేర్కొన్నారు. దేశ చరిత్రను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని, చరిత్రను అర్థం చేసుకున్న వారే దేశ భవిష్యత్తును బలోపేతం చేయగలరని అన్నారు. బ్రిటిష్ పాలనలో జలియన్‌వాలా బాగ్ మారణకాండ, కృత్రిమ కరువులు, భారత సంపద దోపిడీ, రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను ఉపయోగించుకోవడం వంటి అనేక అన్యాయాలు జరిగాయని గుర్తు చేశారు. భారత్ నుంచి



కోహినూర్ వజ్రంతో పాటు అపారమైన సంపదను బ్రిటిష్ పాలకులు తీసుకెళ్లారని, ఆ సంపదను తిరిగి భారత్‌కు అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే బ్రిటిష్ కాలంలో భారత్-పాకిస్తాన్ విభజన ప్రజల అభిప్రాయాలను



పరిగణనలోకి తీసుకోకుండా జరపడం వల్ల రెండు దేశాల మధ్య శాశ్వత వైరుధ్యాలు ఏర్పడ్డాయని అన్నారు. బ్రిటిష్ పాలన ఆనవాళ్లు, వలసవాద భావజాలం నుంచి దేశం పూర్తిగా బయటపడాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. బ్రిటన్ పాఠ్యపుస్తకాల్లో భారత్‌కు సంబంధించిన చరిత్రను వక్రీకరించి చూపుతున్న అంశాలను సరిచేయాలని, భారత చరిత్ర గొప్పతనానికి తగిన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆమె, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలని, పిల్లలకు స్వాతంత్ర్య పోరాట చరిత్రను వివరించి దేశభక్తి, సంస్కృతి, చరిత్ర పట్ల గౌరవాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

## చేనేత రంగం అభివృద్ధితో మహిళలకు ఉపాధి కల్పనకు కృషి

- రాయపర్తిలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కరపత్రం ప్రతినిధి నడికూడ, ఆగస్టు 15**

నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి ఒ విక్రయ సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యులు, మహిళలు, కుల బాంధవులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సంఘం చైర్మన్ గడ్డం నర్మద ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ నర్మద మాట్లాడుతూ.. చేనేత సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసి స్థానిక మహిళలు, సంఘ కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారమని పేర్కొన్న ఆమె, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా సంఘం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సంఘం పురోగతికి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు అందరి సహకారం అవసరమని చైర్మన్ నర్మద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్త రాజు, కార్యదర్శి అడిగిచర్ల పరమేష్, కోశాధికారి దార్న నారాయణదాసు, డైరెక్టర్లు దార్న భానుచందర్, గాదె మార్కండేయ, తుమ్మ గణేష్, కడారి గాయత్రి, రాచర్ల సమ్మయ్య, సంఘ సభ్యులు, కుల బాంధవులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మంత్రి కొండా సురేఖ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు

**కరపత్రం ప్రతినిధి వరంగల్ ఆగస్టు 15**

వరంగల్: ఖిలా వరంగల్‌లోని ఖుషీ మహల్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,డీసీపీ అంకిత్‌కుమార్,డీఎఫ్ఓ నిఖిత,ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,పోలీసులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.తొలుత మంత్రి కొండా సురేఖ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జాతీయ గేయాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది.జాతిపిత మహాత్మా గాంధీ,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి..జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతం,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.పోలీసు పరేడ్‌ను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదికను



మంత్రి ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి కొండా సురేఖ,కలెక్టర్



డాక్టర్ సత్య శారద పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమరయోధులు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కోరగా,మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.దీంతో ప్రాంగణం కరతాళధ్వనులతో మార్మోగింది.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు వివిధ శాఖల్లో ఉత్తమంగా పనిచేసిన అధికారులు,ఉద్యోగులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు.అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్లు జి.సంధ్యారాణి,వై.వి.గణేష్ తదితరులు సందర్శించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎర్రకోటలో స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దంపతులు



**కరపత్రం ప్రతినిధి న్యూఢిల్లీ, ఆగస్టు 15**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటలో శనివారం నిర్వహించిన జాతీయ వేడుకల్లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ధర్మపత్ని విజయలక్ష్మి, కుమార్తె డాక్టర్ గంగుల గంగాభవానితో కలిసి వేడుకలకు హాజరై స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎర్రకోట వేదికగా జరిగిన ఈ జాతీయ వేడుకల్లో దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు. భారత జాతీయ పతాకానికి వందనం చేస్తూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు.

## ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ సర్కిల్లో జాతీయ జెండా స్తూపానికి జాతీయ జెండాను ఎగరవేయాలి

- జాతీయ జెండా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం
- గౌడుగు యాదగిరావు

**కరపత్రం ప్రతినిధి ఆగస్టు 15,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం సర్కిల్లో జాతీయ జెండా స్థూపం నిర్మించబడి ఉన్నది. అంబేద్కర్ సర్కిల్ ను మున్సిపల్ అధికారులు బాగా తగ్గించి చిన్నదిగా చేసి అంబేద్కర్ విగ్రహం మరియు జాతీయ జెండా కొరకు పెద్ద స్థూపాన్ని నిర్మించారు. అయితే మొదట్లో పెద్ద జాతీయ జెండాను దీర్ఘకాలం ఉంచేవారు. కాలం మారుతున్న కొద్దీ స్వాతంత్ర దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవ




సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసేవారు. ఈరోజు స్వాతంత్ర దినోత్సవం 80 వ వార్షికోత్సవం జరుగుతున్నది. మున్సిపల్ ఆఫీసులోనూ, స్థానికంగా బస్తీలలో విద్యాసంస్థల్లో జెండాలు ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. కొంతమంది విద్యాసంస్థలవారు డిజేలు ఏర్పాటు చేసి విద్యార్థులతో ఈసీఐఎల్ చౌరస్తా మీదుగా ప్రదర్శనలు కూడా చేశారు. కానీ ఈసీఐఎల్ చౌరస్తాలో టీవీగా నిలుచున్న జాతీయ జెండా స్తూపానికి జాతీయ జెండా లేకుండా వెలవెల పోతున్నది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఈసీఐఎల్ చౌరస్తాలో ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. వెంటనే అధికారులు స్పందించి ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర గలిగిన సర్కిల్లో జాతీయ జెండా స్థూపానికి జాతీయ జెండాలు ఎగరవేయాలని తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు నుండి గౌడుగు యాదగిరిరావు విజ్ఞప్తి చేస్తున్నరు. నేడు ఆ యొక్క స్థూపానికి కేబుల్ వైర్స్ నిలయంగా మారిపోయింది భవిష్యత్తులో ఆ స్థూపం కూడా కనిపించకుండా పోతుందని భావిస్తున్నాం. జాతీయ జెండాను సగౌరవంగా ఈసీఐఎల్ చౌరస్తాలో ఎగురవేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.